ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.12.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదిని ఇథియోపియా ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత పురస్కారం - 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో సత్కరించింది.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు తమిళనాడులోని వెల్లూరును సందర్శిస్తారు. అనంతరం శీతాకాల విడిది కోసం హైదరాబాద్ చేరుకుంటారు.

3. తెలంగాణ పంచాయితీ ఎన్నికల్లో చివరి , మూడో విడత పోలింగ్ కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది.

4. భారత్ , దక్షిణాఫ్రికా జట్ల మధ్య నాలుగో క్రికెట్ మ్యాచ్ ఈరోజు అటల్ బిహారీ వాజ్ పేయ్ ఏకానా క్రికెట్ స్టేడియంలో ఈ సాయంత్రం జరుగుతుంది.

**PM - ETHIOPIA**

ప్రధానమంత్రి నరేంద్రమోదిని ఇథియోపియా ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా 'తో సత్కరించింది. భారత్-ఇథియోపియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో నరేంద్ర మోదీ చేస్తున్న అసాధారణ కృషి , ప్రపంచ రాజనీతిజ్ఞుడిగా ఆయన దార్శనిక నాయకత్వం కోసం ఇథియోపియా , ఆడిస్ అంతర్జాతీయ సమావేశ మందిరంలో నిన్న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును నరేంద్రమోదీకి ప్రదానం

చేశారు.  ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతలలో ఒకటైన ఇథియోపియా    దేశ అత్యున్నత అవార్డును స్వీకరించడం తనకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. ఎన్నో యేళ్ళుగా ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకున్న భారతీయులు,  ఇథియోపియన్లందరికీ ప్రధానమంత్రి   నరేంద్రమోదీ ఈ అవార్డును అంకితం చేశారు.

**BYTE ... ETHIOPIA-AWARD**

NSD

**PM OMAN**

కాగా,  ప్రధానమంత్రి జోర్డాన్ ,  ఇథియోపియా పర్యటనలను ముగించుకుని ,  చివరగా ఈరోజు ఒమన్‌కు చేరుకుంటారు. ఒమన్ దేశాధినేత సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ తో సమావేశమై     , ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. భారత్, ఒమన్ దేశాల దౌత్య సంబంధాలకు 70 యేళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది.

NSD

**PRESIDENT - TN VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ము ర్ము ఈరోజు తమిళనాడులోని వెల్లూరును సందర్శిస్తారు. శ్రీపురం స్వర్ణ దేవాలయంలో దర్శనం అనంతరం  ,  హారతిలో పాల్గొంటారు. ఆలయ ప్రాంగణంలో ధ్యాన మండపాన్ని ప్రారంభించి, ఒక మొక్కను నాటుతారు. తమిళనాడు గవర్నర్  R N రవి, కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్  L. మురుగన్ వెల్లూరులో రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. అనంతరం, వార్షిక   శీతాకాల విడిది లో భాగంగా ఈ   మధ్యాహ్నం  తెలంగాణ, హైదరాబాద్ చేరుకుంటారు.  రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు ఘనంగా స్వాగతం పలికేందుకు రాష్ట్ర యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.   ఈనెల  22 వరకు సికింద్రాబాద్ ,  బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి విడిది చేస్తారు.

NSD

**లోక్‌సభ – బీమా బిల్:**

లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'సబ్కా బీమా సబ్కి రక్ష ' పేరుతో బీమా చట్టాలు (సవరణ) బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. పాలసీదారుల రక్షణను బలోపేతం చేయడం, బీమా వ్యాప్తిని మరింతగా పెంచడం , దేశంలో బీమా రంగం వృద్ధిని వేగవంతం చేయడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. కాగా, ఈ బిల్లు 1938 బీమా చట్టం , 1956 జీవిత బీమా కార్పొరేషన్ చట్టం, 1999 భారత బీమా నియంత్రణ , అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డిఎఐ) చట్టం వంటి కీలక చట్టాలను సవరిస్తూ తెచ్చిన బిల్లు ఇది. బిల్లును సభలో ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ , ఇది మెరుగైన నియంత్రణ , పర్యవేక్షణ, బీమా మధ్యవర్తుల సేవలు నిరవధికంగా కొనసాగేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. పారదర్శకత పెంచడం , విదేశీ పెట్టుబడులు (FDI) పెంపు, చట్టం ఆచరణలో సమస్యల సడలింపే ఈ బిల్లు లక్ష్యమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

(ఎస్/బి – నిర్మలా సీతారామన్)

NSD

**SUMMIT ON TRADITIONAL MEDICINE**

సాంప్రదాయ వైద్యం రెండవ ప్రపంచ శిఖరాగ్ర సదస్సు ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమౌవుతుంది. ఈ సదస్సును ప్రపంచ ఆరోగ్య సంస్థ , భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విధాన నిర్ణేతలు, శాస్త్రవేత్తలు, నాయకులు, తదితరులు పాల్గొంటారు. సమతుల్య, సమ్మిళిత, స్థిరమైన ఆరోగ్య వ్యవస్థల ఉమ్మడి దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చర్చలు జరుపుతారు. సాంప్రదాయ వైద్య వ్యవస్థలు ప్రజల-కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ, శ్రేయస్సుకు ఏ విధంగా తోడ్పడతాయనే విషయంపై ఈ సదస్సు దృష్టి పెడుతుంది. ఈ కార్యక్రమంలో 25 కి

పైగా సెషన్లలో 170 మందికి పైగా వక్తలు పాల్గొని విజ్ఞానం , విధానం, ఆచరణ తదితర అంశాలపై తమ దృక్కోణాలను ప్రదర్శిస్తారు.

NSD

**మూడో దశ పోలింగు:**

తెలంగాణలో, చివరి, మూడో విడత పంచాయితీ ఎన్నికల్లో ఈరోజు 3 వేల 752 గ్రామ పంచాయతీలు, 28 వేల 410 వార్డులకు పోలింగ్ కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది. 53 లక్షల ఆరు వేల మంది కి పైగా ఓటర్లు 36 వేల 483 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సర్పంచ్ పదవికి 12 వేల 652 మంది అభ్యర్థులు, వార్డు సభ్యుల స్థానాలకు 75 వేల 725 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. బ్యాలెట్ పద్దతిలో పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపును చేపడతారు. రాష్ట్ర ఎన్నికల సంఘం 77 వేల మందికి పైగా పోలింగ్ సిబ్బందిని ఎన్నికల విధుల్లో నియమించింది. కాగా, ఈ విడతలో 394 గ్రామ పంచాయతీలు, 7 వేల 908 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. 11 గ్రామ పంచాయతీలు , 116 వార్డులలో నామినేషన్లు దాఖలు కాలేదు. మరో రెండు పంచాయితీలు, 18 వార్డు సభ్యుల ఎన్నిక నిలిచిపోయింది.

**----MSL**

**JITENDRA- MEDIA CONCLAVE**

2027 నాటికి అంతరిక్షంతో పాటు , సముద్ర గర్భంలో సమాంతర మానవ మిషన్లతో భారత్ ప్రపంచ మైలురాయిని సాధిస్తుందని కేంద్ర భూ శాస్త్రాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... భారత్ 500 మీటర్ల మానవ సహిత లోతైన సముద్ర మిషన్ ను నిర్వహిస్తుందని , భవిష్యత్తులో స్వదేశీ జలాంతర్గామి మత్స్యాని ఉపయోగించడం ద్వారా , 6 వేల మీటర్లు లోతు వరకు అన్వేషించే

అవకాశం కల్పిస్తుందన్నారు. వందల కొద్దీ అంతరిక్ష స్టార్టప్ కంపెనీలు , వ్యవస్థాపకులతో అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ ఎన్నో రెట్లు వృద్ధి చెందుతుందని , జాతీయ అభివృద్ధి ప్రపంచ సహకారానికి కీలకంగా మారుతుందని మంత్రి అన్నారు.

NSD

**MANDAVIYA - PUNE GRAND TOUR**

కేంద్ర యువజన, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ న్యూఢిల్లీలో బజాజ్ పూణే గ్రాండ్ టూర్ 2026 సైక్లింగ్ ఛాలెంజ్ ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పిటి ఉష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాండవియా మాట్లాడుతూ... సైక్లింగ్ అత్యుత్తమ, అతి సులభంగా అందుబాటులో ఉండే ఆరోగ్యకర ఫిట్నెస్ రూపాలలో ఒకటిగా ఉందని, ఫిట్ ఇండియా ఉద్యమంలో అంతర్భాగంగా మారిందని అన్నారు. సండే ఆన్ సైకిల్ కార్యక్రమం సాధించిన విజయాన్ని ప్రస్తావిస్తూ మంత్రి... దేశ వ్యాప్తంగా గత ఆదివారం సుమారు 8 వేల 300 ప్రదేశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

NSD

**NADDA- TAMIL NADU TB**

దేశంలో క్షయ మరణాలు దాదాపు 25 శాతం తగ్గాయని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. వైద్య చికిత్స కవరేజ్ 92 శాతం దాటిందని, ఇది ప్రపంచ ప్రమాణాలను అధిగమించిందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా తమిళనాడుకు చెందిన పార్లమెంటు సభ్యులతో మంత్రి నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... క్షయ వ్యాధి నిర్మూలనలో ముందస్తు గుర్తింపు, స్థిరమైన జన్ భాగీదారీ కీలకమైనవని అన్నారు. నిక్షయ్ పోషణ్ యోజన కింద, క్షయ రోగులకు నెలవారీ పోషకాహార మద్దతును వెయ్యి రూపాయలకు పెంచామని తెలిపారు. క్షయ బాధితులను సమీకరించడంలో , మద్దతు ఇవ్వడంలో తమిళనాడు జన్ భగీదారీ విధానాన్ని జేపీ నడ్డా ప్రశంసించారు.

NSD

**CRICKET- IND SA T20I**

ఐదు మ్యాచ్ ల టి20 క్రికెట్ సిరీస్ భాగంగా , భారత్, దక్షిణాఫ్రికాల మధ్య నాలుగో మ్యాచ్ ఈరోజు అటల్ బిహారీ వాజ్ పేయ్ ఏకానా క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో ఉన్న భారత్ , ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకుని దక్షిణాఫ్రికాపై 3-1 ఆధిక్యం సాధించాలని చూస్తోంది. ఈ సిరీస్ లో ఐదవది , చివరి మ్యాచ్ ఎల్లుండి అహ్మదాబాద్ లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరుగుతుంది.

NSD

**SHUKLA :: AARTI MP-II 17.12.2025**

**PM - ETHIOPIA**

Prime Minister Narendra Modi was conferred with Ethiopia's highest award 'The Great Honour Nishan of Ethiopia' by his Ethiopian counterpart Dr. Abiy Ahmed Ali. Prime Minister is on a two-day visit to the African country which shares historic ties with India. The award was conferred upon Prime Minister Modi in a special ceremony hosted at the Addis International Convention Centre in Addis Ababa, the capital of Ethiopia for his exceptional contribution towards strengthening India-Ethiopia partnership and for his visionary leadership as a global statesman.

Speaking on the occasion, Prime Minister Narendra Modi noted that it was an honor for him to accept the award from one of most ancient civilizations of the world, and he did so with a deep sense of humility and gratitude. Prime Minister Modi dedicated the award to all those - Indians and Ethiopians - who have nurtured the bilateral ties for ages and conveyed heartfelt gratitude on behalf of the 1.4 billion Indians for being bestowed with this honour.

**BYTE- PM on award**

Earlier India and Ethiopia decided to elevate their bilateral relationship to a strategic partnership following wide-ranging talks between Prime Minister Narendra Modi and his Ethiopian counterpart Dr. Abiy

Ahmed Ali in Addis Ababa. Both countries also signed three MoUs in the field of UN Peacekeeping Operations Training, Mutual Administrative Assistance in Custom Matters and establishment of Data Centre at the Ministry of Foreign Affairs of Ethiopia. After his arrival at Addis Ababa, the capital of Ethiopia yesterday evening, Prime Minister Narendra Modi held extensive discussions with PM of Ethiopia Dr. Abiy Ahmed Ali, during which India and Ethiopia decided to elevate their ties to a Strategic Partnership.

Prime Minister Narendra Modi said that the elevation of ties would provide "new energy, new momentum and new depth" to India--Ethiopia relations. He thanked the Ethiopian leadership for its support to India in the fight against terrorism, underlining the importance of cooperation among friendly nations on the issue.

**Byte of PM- On elevation of Ties**

Prime Minister Modi thanked Ethiopia for its solidarity in the wake of Pahalgam terror attack and for strengthening the global fight against terrorism. More from our correspondent:

Prime Minister will today address the session of the parliament of Ethiopia.

**SUSHIL CHANDRA TIWARI/ETHIOPIA/MAIL/0352 HRS**

**SHUKLA MP-II 17.12.2025**

**PM OMAN**

Prime Minister Narendra Modi will arrive in Oman today on the last leg of his three-nation tour after concluding his visit to Jordan and Ethopia. Mr Modi is visiting the friendly nation in the Gulf region on the invitation of the Head of State of the Sultanate of Oman, Sultan Haitham bin Tarik. Prime Minister Modi will be accompanied by a high-level delegation.

The visit is of great significance as it will be taking place when India and Oman are celebrating the 70th anniversary of the establishment of their diplomatic relations. More from our Correspondent:

**(V/C - RAJESH BALI)**

"India shares a special partnership with the Sultanate of Oman, built on centuries-old contacts, and supported by trade linkages and people-to-people ties. In present times, the relationship has evolved into a strategic partnership characterized by robust cooperation in diverse areas of mutual

interest.

In the backdrop of the earlier state visit of the Sultan of Oman to India in December, last year when both the leaders had together agreed on a future roadmap to deepen ties between the two countries, a number of documents that are expected to be signed during the Prime Minister’s visit are almost near the finalization.

During his two-day visit, Prime Minister Modi will hold comprehensive review of the entire spectrum of the bilateral relations with the Sultan of Oman and also exchange perspectives on regional and international issues of mutual interest. He is expected to address business leaders from both the countries at a business forum and is also scheduled to address the Indian community here, which is eagerly waiting for his arrival. This is Rajesh Bali for Akashvani News from Oman."

**CB/RAJESH BALI/OMAN/MAIL/0350**

**SANJIO :: HC EPP 16-12-2025**

**FUR REV. LS BIMA BILL**

The Lok Sabha has passed the Sabka Bima Sabki Raksha (Amendment of Insurance Laws) Bill 2025. The Bill seeks to amend the Insurance Act 1938, the Life Insurance Corporation Act, 1956 and the Insurance Regulatory and Development Authority Act, 1999. The bill is aimed at accelerating the growth and development of the insurance sector and to ensure better protection of policyholders. It also proposes to improve ease of doing business for insurance companies, and to bring transparency in regulation making and to improve regulatory oversight over the sector.

Replying to the discussion, Finance Minister Nirmala Sitharaman said that the government launched several insurance schemes for the welfare of people. She said the government has also taken steps to strengthen the public sector insurance companies. She said, over 17 thousand crore rupees have been infused in the public sector insurance companies so that they can compete efficiently. She said, FDI limits have been raised to provide better services to the people. The Minister said, insurance density, penetration and coverage registered remarkable growth in the last 11 years. She highlighted that in the recent 56th GST Council meeting, the decision was taken to waive off GST from life and health insurance premium. She said, the GST council secretariat is monitoring complaints

regarding GST cut benefits not being passed on to policyholders. She said the government is taking steps to strengthen the regulatory mechanism of the insurance sector. The Minister highlighted the need to spread awareness about insurance among people.

**(S/B- Nirmala Sitharaman)**

**SHUKLA :: AARTI MP-I 17.12.2025**

**PRESIDENT- SOUTHERN SOJOURN**

President Droupadi Murmu will be arriving at the Rashtrapati Nilayam, Bolarum in Secunderabad later this afternoon for the annual southern sojourn till 22nd of this month. The state authorities have made all arrangements for the 6-day sojourn. The President will be inaugurating the National Conference for Chairpersons of Public Service Commissions of state on 19th of this month and attend a conference on Timeless Wisdom of Bharat - Pathways of Peace and Progress, organised by Brahma Kumaris at Gachibowli on 20th of this month.

Meanwhile, Hyderabad and Cyberabad police Commissionerates in Hyderabad have imposed a ban on the operation of remotely controlled drones, paragliders and micro light aircrafts in the Alwal and Gachibowli Police Station areas during the Visit of the President.

**MS LAKSHMI, HYDERABAD/MAIL/0554**

**SANJIO EP-1 16.12.2025**

**MANDAVIYA- PUNE GRAND TOUR**

Union Minister of Youth Affairs and Sports Dr Mansukh Mandaviya today unveiled the trophy of acycling challenge, Bajaj Pune Grand Tour 2026 in New Delhi. On the occasion,President of Indian Olympic Association P T Usha was present. Addressing the gathering, Dr Mandaviya said that cycling has emerged as one of the best and most accessible forms of fitness and become an integral part of the Fit India Movement. Highlighting the achievement of Sundayon Cycle initiative, the Minister noted that last Sunday, the event was organised at around 8 thousand 300 locations across the country.

**BYTE-MANSUKH MANDAVIYA (GNR MAIL)**

This upcoming event will be organised in collaboration of Pune administration and Maharashtra government between 19th to 23rd January next year.

**<><> ADITYA/SAKLEEN/1922**

**JEETENDRA:MS NP-I 16.12.2025**

**NADDA- TAMIL NADU TB**

Union Health Minister Jagat Prakash Nadda today said that TB mortality in India has reduced by about 25 per cent and treatment coverage has crossed 92 per cent, surpassing global benchmarks. Meeting Members of Parliament (MPs) from Tamil Nadu, on the sidelines of the ongoing Winter Session of Parliament, he said that early case detection strategy and sustained Jan Bhagidari is central to TB elimination. The Minister also said that under the Nikshay Poshan Yojana, monthly nutritional support for TB patients has been doubled from five hundred rupees to one thousand rupees, with over four thousand four hundred crore rupees directly transferred to more than one crore beneficiaries since 2018.

Mr. Nadda commended Tamil Nadu's Jan Bhagidari approach, in mobilising communities and supporting TB-affected individuals. He encouraged MPs to prioritise TB in DISHA meetings, visit health facilities, interact with patients and frontline workers, support optimal deployment of handheld X-ray machines, and mobilise local resources, including Nikshay Mitras, to strengthen last-mile delivery.

**<><>SAUMYA/ADARSH/2211HRS**

**JEETENDRA NP-II 16.12.2025**

**CRICKET- IND SA T20I**

In men's cricket, India will face South Africa in the fourth T20 International match of the series at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium, in Lucknow tomorrow evening. The match will begin at 7 PM. India, currently leading 2-1 in the five match T20I series and will look to seal the series and take an 3-1 lead against the Proteas.The fifth and final match is scheduled at the Narendra Modi Stadium in Ahmedabad on Friday. Meanwhile, Indian all-rounder Axar Patel was ruled out of the remaining two T20I matches of the five-match series against South Africa due to illness, the Board of Control for Cricket in India (BCCI) said yesterday. The BCCI said in its statement that the star all-rounder will be with the Indian side in Lucknow and that Patel will undergo further medical assessment. In place of Axar Patel, the BCCI Men's Selection Committee named Shahbaz Ahmed as his replacement for the remaining T20I matches against South Africa in Lucknow and Ahmedabad.

NET/2242HRS